APTEL/2009/29308

స్నేహిత

# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

01-04-2026

గురువారం

హైదరాబాద్

సంపుటి: 17 । సంచిక: 158

పేజీలు: 04 । వెల: 5/-

ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:

https://epaper.expresstelugudaily.com




## పసుపు రైతులకు ప్రభుత్వ అండ


- తేమకు గురైన పసుపును కూడా కోతలు లేకుండా కొనుగోలు
- రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- 'రైతు నేస్తం' 88 వ ఎపిసోడ్ విజయవంతంగా జరిగింది
- నానో యూరియా, నానో డీ.ఏ.పీ వినియోగం ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



2

## తెలంగాణలో ఆటో ఎల్పీజీ కష్టాలు

- కొరత తీవ్రరూపం దాల్చింది
- ప్రైవేట్ అవుట్‌లెట్‌లలో గ్యాస్ నిల్వలు అడుగంటిపోయాయి
- రాష్ట్రానికి అదనపు ఎల్పీజీ సరఫరాను తక్షణమే పెంచాలి
- కేంద్రానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ



2

రాష్ట్రంలో ఆర్టీసీని రక్షించుకోవడానికి అన్ని కార్యక్రమాలు చేస్తూనే మహాలక్ష్మి పథకం అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సహచరులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ఆర్టీసీ బస్సులను శాసన సభకు పిలిపించి మహాలక్ష్మి పథకం అమలు చేశామని తెలిపారు. మంగళవారం ప్రజాభవన్‌లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీలో మహాలక్ష్మి ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదాపై జరిగిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.



# మహాలక్ష్మి పథకంతో.. మహా ప్రయోజనం

## 300 కోట్ల ప్రయాణాలతో మహిళలకు రూ.10 వేల కోట్ల ఆదా!

### రూ. 57 వేల కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు అందించాం

- మహిళలను కోటీశ్వరులను చేయడానికి ఎన్ని అవరోధాలు వచ్చినా సాధిస్తూ ముందుకు వెళతాం: భట్టి విక్రమార్క
- మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర కీలకం
- రాష్ట్రంలో ప్రతి మూలాల్లో ఆర్టీసీ బస్సులు నడిపేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం: మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:**

రాష్ట్రంలో ఆర్టీసీని రక్షించుకోవడానికి అన్ని కార్యక్రమాలు చేస్తూనే మహాలక్ష్మి పథకం అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ మిగతా2లో...



## బీజాపూర్‌లో 25 మంది మావోయిస్టుల లొంగుబాటు

### 93 ఆయుధాలతో లొంగిపోయిన మావోయిస్టులు

### 7.2 కిలోల బంగారం, రూ. 2.90 కోట్ల నగదు పోలీసులకు అప్పగింత

**చర్ల, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** నక్సల్స్ మిషన్ 2026 గడువు ముగుస్తుండటంతో చివరి రోజైన మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు 93 ఆయుధాలతో లొంగిపోయారు. ఈ సందర్భంగా 7.2 కిలోల బంగారం, రూ. 2.90 కోట్ల నగదును మావోయిస్టులు పోలీసులకు అప్పగించారు. సుక్మా జిల్లాలో ఇద్దరు మవోయిస్టులు లొంగిపోయారు. ఎస్పీ కిరణ్ చవాన్ మాట్లాడుతూ.. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో రూ.10 లక్షల నగదుతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు ఉన్న భారీ డంపును స్వాధీనం చేసుకోవడం ద్వారా భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయన్నారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఈ సందర్భంగా బీజాపూర్ ఎస్పీ జితేందర్ కుమార్ యాదవ్‌ను అభినందించారు.

## హత్య కేసులో 15 మంది నిందితులకు జీవిత ఖైదు

### కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ తీర్పు

**కరీంనగర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో 15 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. కరీంనగర్ రూరల్ మండలంలోని దామనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతి (18) గ్రామ మత్స్యకార పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. చెరువుల వివాదంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు అతడిని హత్య చేశారు.రాళ్లతో దాడి చేసి, కండువాను మెడకు బిగించి హతమార్చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 15 మంది నిందితులకు జీవిత ఖైదుతోపాటు రూ.1500 చొప్పున జరిమానా విధించింది. మరో నిందితుడు మైనర్ కావడంతో అతడిపై బాలనేరస్థుల న్యాయస్థానంలో విచారణకు అనుమతించింది.



## అన్ని మతాలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయి

- మతాల బోధనలలో దేనిలోనూ హింసకు స్థానం లేదు
- శాంతి కోసం పోప్ లియో 14 చేసిన విజ్ఞప్తిని సమర్థిస్తున్నా
- యావత్ ప్రపంచ ప్రజలు శాంతి కోసం కృషి చేయాలి
- పశ్చిమాసియాలో యుద్ధం వేళ దలైలామా కీలక వ్యాఖ్యలు

2

## నెరవేరిన టార్గెట్ మార్చి 31

- మావోయిస్టు రహితంగా మారిన బస్తర్
- ఛత్తీస్‌గఢ్‌లో నెరవేరిన కేంద్ర ప్రభుత్వ మిషన్
- భద్రతాబలగాల ఎడతెరిపి లేని ఆపరేషన్ల ఫలితం
- 11ఏళ్లుగా మోడీ సర్కారు ప్రత్యేక ఫోకస్
- పెద్దసంఖ్యలో మావోయిస్టుల అరెస్టులు, లొంగుబాట్లు
- అంతరించిపోయే దశకు మావోయిజం
- 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిజాన్ని నిర్మూలిస్తాం
- 2024లో ప్రకటించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- ఒకరోజే ముందే బస్తర్ వామపక్ష తీవ్రవాద రహిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం




**ఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** నాలుగు దశాబ్దాలకు పైగా బస్తర్‌లో సాగిన నక్సలిజం చరిత్రలో కలిసిపోయింది. నక్సల్ రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర చేపట్టిన మిషన్‌తో మావోయిస్టు తిరుగుబాటుకు తెరపడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1980వ దశకంలో మావోయిస్టులపై పోలీసుల ఒత్తిడి, నిర్బంధం పెరిగాయి. దీంతో వారు పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ దండకారణ్యాలను సురక్షిత షెల్టర్ జోన్‌లుగా మార్చుకున్నారు. నాటి నుంచి నేటివరకు దాదాపు 45 ఏళ్ల పాటు అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్‌ల ఫలితంగా ఎట్టకేలకు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యాలు వేదికగా మావోయిస్టుల కార్యకలాపాలకు తెరపడింది. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిజాన్ని నిర్మూలిస్తామని 2024లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ప్రకటనకు అనుగుణంగా సరిగ్గా 2026 మార్చి 31వ తేదీకి ఒక రోజు ముందు (సోమవారం) కీలక ప్రకటన విడుదలైంది. బస్తర్‌ను వామపక్ష తీవ్రవాద రహిత ప్రాంతంగా ప్రకటించారు. మావోయిస్టుల రెడ్ కారిడార్‌గా పేరొందిన బస్తర్‌లో చోటుచేసుకున్న ఈ పురోగతి కేంద్ర ప్రభుత్వ లక్ష్యసిద్ధికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

## తెలంగాణలో 1.40 లక్షల రేషన్ కార్డులు రద్దు

- దేశవ్యాప్తంగా 5.51 లక్షల రేషన్‌దుకాణాలో ఆపాస్ పరికరాలను అమర్చాం
- దీంతో రేషన్‌సరకుల పంపిణీ అక్రమాలకు చోటు లేకుండా పోయింది
- దేశ వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 41.41 లక్షల కార్డులను తొలగించాం
- అతి తక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో 102 కార్డులు రద్దు
- అత్యదికంగా రాజస్థాన్‌లో 6 లక్షలకు పైగా కార్డులు తొలగింపు
- ప్రజా పంపిణీ వ్యవస్థ డేటాబేస్‌ను ఇతర సంక్షేమ పథకాలతో లింక్‌చేసే ప్రతిపాదన లేదు
- కేంద్ర మంత్రి జయంతిభాయ్ బాంభానియా

2

## ప్రజాపాలన ప్రతిబింబించేలా.. గ్రామసభలు నిర్వహించాలి

- వార్డు సభ్యుల నుంచి ఎంపీలు, మంత్రుల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలి
- పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు తమ అనుభవాలను పంచుకోవాలి
- ప్రజల నుండి వచ్చే అభిప్రాయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- గ్రామాలకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలి
- డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు



2

## భగవాన్ మహావీరుని బోధనలు అందరికి ఆదర్శం

- దేశంలో హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది
- రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్
- జైన్ సమాజం సామాజిక సేవలు ప్రశంసనీయం
- బి.ఆర్.ఎస్ ఎల్.పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు
- భక్తిని సాంస్కృతిక వైభవంతో మేళవించిన ఉత్సాహభరితమైన శోభా యాత్ర
- అత్యంత వైభవంగా భగవాన్ మహావీర్ జయంతోత్సవాలు

2



# భగవాన్ మహావీరుని బోధనలు అందరికి ఆదర్శం



**హైదరాబాద్:** అహింస, సత్యం, మరియు ఆత్మనిగ్రహం వంటి భగవాన్ మహావీరుని సూత్రాలు, ప్రగాఢమైన ఆధ్యాత్మిక బోధనలు అందరికి ఆదర్శం అని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ చెప్పారు. జైన మత స్థాపకులు, 24వ తీర్థంకరులైన భగవాన్ మహావీరుని 2625వ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ జైన్ సేవా సంఘ్ హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించింది. తొలుత మహావీర్ జయంతిని పురస్కరించుకొని శ్రీ జైన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో బేగం బజార్, ఫీల్ ఖానా జైన్ మందిరం నుండి భక్తిని సాంస్కృతిక వైభవంతో మేళవించిన ఉత్సాహభరితమైన భారీ శోభా యాత్ర ప్రారంభమై నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు సాగింది. ఈ భారీ ఊరేగింపులో భగవాన్ మహావీర్ ప్రధాన రథం, విభిన్న ఇతివృత్తాలతో కూడిన శకటాలు, సాంప్రదాయ దుస్తులలో పురుషులు, మహిళలు పిల్లలు, సంగీత బృందాలు, గుర్రపు బగ్గీలు, యువతుల స్కూటర్ ర్యాలీ మరియు పవిత్రమైన కుండలను మోస్తున్న మహిళలు పాల్గొన్నారు. అంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగిన భగవాన్ మహావీర్ జయంతోత్సవాలను మొహమ్మద్ అజారుద్దీన్ భగవాన్ మహావీర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చారిత్రాత్మక "గంగాజమునీ తెహజీబ్"లో భాగంగా అన్ని మతాలను గౌరవించడం ద్వారా దేశంలో హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అన్ని మతాల మధ్య ఐక్యత మరియు సహజీవనాన్ని పెంపొందించే సమ్మేళన సంస్కృతి కొనసాగుతూనేఉండాలని, అందరు అన్ని పండుగలను శాంతియుతంగా జరుపుకోవడానికి హైదరాబాద్ ఒక ఉదాహరణగా నిలవాలన్నారు. టి. హరీష్ రావు మాట్లాడుతూ భగవాన్ మహావీర్ చెప్పిన "అహింస పరమో ధర్మః" అనే సందేశం కేవలం మాట కాదని, అది ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన జీవన విధానమని అన్నారు. హింస, ద్వేషం పెరుగుతున్న ఈ కాలంలో మహావీరుని బోధనలు సమాజానికి దిక్సూచిగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, జైన, బౌద్ధ ఆరామాలకు ఈ నేల కేంద్రంగా ఉందని హరీష్‌రావు తెలిపారు. తమ ప్రభుత్వంలో జైన్ సమాజానికి తగిన ప్రాధాన్యం కల్పించామని, మైనార్టీ కమిషన్‌లో సభ్యత్వం, ఉప్పల్ భగాయత్‌లో జైన్ భవన్ కు భూమి కేటాయింపు వంటి చర్యలు తీసుకున్నామని వివరించారు. జైన్ సమాజం సామజిక సేవలు ప్రశంసనీయం అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అహింస, సత్యం వంటి భగవాన్ మహావీర్ బోధించిన సూక్తులను ప్రతి ఒక్కరు పాటించి సన్మార్గంలో నడవాలని కోరారు. విశ్వ హిందూ పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు హుకుంచంద్జీ సావ్లా మాట్లాడుతూ మహావీర్ జయంతి ప్రధానంగా జైన పండుగ అయినప్పటికీ, భగవాన్ మహావీరుని బోధనలు మత పరమైన సరిహద్దులను అధిగమించి, మానవాళికి శాశ్వతమైన జ్ఞానాన్ని అందిస్తామన్నారు. ఈ ఉత్సవాలలో ప్రముఖ భక్తి గాయని గాయకులూ భక్తి పాటలను ఆలపించగా, తెలంగాణ రాష్ట్ర మైనారిటీల కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా, శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ చైర్మన్ యోగేష్ కుమార్ సింగి, అధ్యక్షులు ఉమేష్ బాజీరెచ్చ, సీనియర్ ఉపాధ్యక్షులు కైలాష్ భండారి, ఉపాధ్యక్షులు వినోద్ ముఖాన, కార్యదర్శి విమల్ ముథ, కోశాధికారి సురేష్ సూరన, సంయుక్త కార్యదర్శి యోగేష్ సోని, ముఖ్య కన్వీనర్లు సునీల్ కావడియా, దిలీప్ భండారి, దిలీప్ షెటియా, వర్కింగ్ కమిటీ సభ్యులు అశోక్ ముథ, మనోజ్ టాటెడ్, రాకేష్ సూరన, మహావీర్ టాటెడ్, జైన సాధువులు, సాధ్వీలు, జైన ఆచార్యులు, సంతులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకంతో మహా ప్రయోజనం

**(మొదటి పేజీ తరువాయి)**

(మొదటి పేజీ తరువాయి)

సహచరులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ఆర్టీసీ బస్సులను శాసన సభకు పిలిపించి మహాలక్ష్మి పథకం అమలు చేశామని తెలిపారు. మంగళవారం ప్రజాభవన్‌లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీలో మహాలక్ష్మి ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదాపై జరిగిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నెల నెల ఆ సొమ్ములు చెల్లించాలని గతంలోనే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారని గుర్తు చేశారు. ప్రతి నెల ఎంత మంది ప్రయాణం చేస్తున్నారో వాటి వివరాలు ఆర్థిక శాఖకు పంపిస్తుండటంతో ఆర్టీసీ కి డబ్బులు చెల్లిస్తుందన్నారు. మహిళలు దాదాపు 300 కోట్ల సార్లు ప్రయాణించి రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల ప్రయోజనాలు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుంది. భవిష్యత్ లో మీరంతా ప్రయాణం చేసిన నగదు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి.. చెల్లిస్తుందని స్పష్టం చేశారు. వడ్డీలేని రుణాలు సంవత్సరానికి రూ. 20 వేల కోట్లు బ్యాంకు లింకేజీ తో లక్ష కోట్లు మహిళలకు ఇప్పించనున్నట్లు తెలిపారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే అని ఇందిరమ్మ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. ఇప్పటికే రూ. 57 వేల కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు అందించామని, రాబోయే 3 సంవత్సరాల్లో లక్ష కోట్లు మహిళలకు దాటిస్తామని అవి లక్షా 50 వేల కోట్లు దాటుతుందన్నారు. మహిళలకు లక్ష కోట్లకి చెల్లించాల్సిన వడ్డీ చెల్లిస్తున్నామని తాము ఇప్పటికీ రూ. 3800 కోట్లలో వేయి కోట్లు చెల్లించడం జరిగిందని, బడ్జెట్లో రూ. 2800 కోట్లు పెట్టామని చెప్పారు. వచ్చే 5 సంవత్సరాల్లో 10 వేల కోట్లు మహిళలకు వడ్డీ చెల్లిస్తామని, మహిళల ద్వారా కొత్త ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని, దీనిపై ఎలాంటి కఠిన నిర్ణయాలు అయిన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్ లో పెద్ద ఎత్తున మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లలో చేర్పిస్తున్నామని వారికి వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. వారిని సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి నిధులు ఇచ్చి వారిని వ్యాపారస్థులను చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, మంత్రి సీతక్క నేతృత్వంలో అనేక కొత్త పథకాలు తీసుకొస్తున్నారు. మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశారని, సోలార్ పవర్ ప్లాంట్ ,పెట్రోల్ బంకులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబం సమాజం ఆర్థికంగా బలోపేతం అవుతుంది. మహిళలను కోటీశ్వరులను చేయడానికి ఎన్ని అవరోధాలు వచ్చినా సాధిస్తూ ముందుకు వెళతామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో డిసెంబర్ 9 2023 మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని మంత్రి పొన్నం అన్నారు. మహిళా ప్రయాణికులే కాదు సీతక్క తాను డిప్యూటీ సీఎం కలిసి మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పక్షాన మహిళలకు అభినందనలు తెలియజేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కి సంబంధించి యాజమాన్యం తో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. రోజుకు 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 మంది మహిళా ప్రయాణికులు 97 డిపోలు 35 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు ప్రయాణం చేస్తున్నాయి. ఈ మహాలక్ష్మీ పథకం విజయవంతం అవడం లో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. రాఖీ పండగ వచ్చిన కుటుంబ సభ్యులతో గడపకుండా ఆర్టీసీ డ్యూటీ చేస్తూ రికార్డు స్థాయిలో ప్రయాణికులను తరలించారు. ఇటీవల శాసనసభలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసుకున్నామని, నియోజకవర్గాల వారీగా అవసరమైన కొత్త రూట్‌లు, కొత్త బస్సులు, బస్ స్టేషన్‌ల అభివృద్ధి పై నివేదిక తీసుకున్నామన్నారు. ఇటీవల హైదరాబాద్ లో 340 కొత్త రూట్ లలో కొత్తగా బస్సులు నడపడం ప్రారంభించామని, రాష్ట్రంలో ప్రతి మూలాల్లో ఆర్టీసీ బస్సులు నడిపేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. సీసీఎస్, పీఎఫ్‌బకాయిలు తీరుస్తున్నామన్నారు. యూనియన్ ల ఏర్పాటు , ఆర్టీసీ విలీనం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మిగిలిన ఏ సమస్య ఉన్న ఆర్టీసీ మీ సమస్యలు పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు తెచ్చింది 2018లో మేము తెచ్చింది కాదు.. కొంత మంది యూనియన్‌ల పేరుతో కావాలని రెచ్చగొడుతున్నారు. తెలంగాణలో ఆర్టీసీ లైఫ్ లైన్.. రైల్వే కనెక్టివిటీ తక్కువ.. ఇక్కడ బస్సుల్లో ఎక్కువగా ప్రయాణిస్తుంటారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో డిసెంబర్9వ తేదీన సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రకటించిన రోజు మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చిందని మంత్రి సీతక్క అన్నారు. రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన 48 గంటల్లో మహా లక్ష్మీ ద్వారా ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి రూ. 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు. రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టీసీ లో ఉచితంగా బస్సు ప్రయాణం చేసి వెళ్లవచ్చున్నారు. దీనిని కొంతమంది రాజకీయంగా ఆడవాళ్ళకి ఫ్రీ బస్సు ఎందుకు అని తప్పుడు ప్రచారాలు చేశారు.

## ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభలు నిర్వహించాలి

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభలను నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే విధంగా ఉండేలా చూడాలని సూచించారు. గ్రామసభలకు వార్డు సభ్యుల నుంచి ఎంపీలు, మంత్రుల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభల్లో ముఖ్యమంత్రి సందేశంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు గ్రామసభల్లో తమ అనుభవాలను పంచుకోవాలని సూచించారు. జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారంతో పాటు పాలు, రాగి జావా అందించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజల నుండి వచ్చే అభిప్రాయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామాలకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలును కలెక్టర్లు నిరంతరం సమీక్షిస్తూ విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చిందని, అదే ఉత్సాహంతో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామసభల నిర్వహణపై ప్రతి జిల్లాలో నివేదికలు సమర్పించాలని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను వివరించాలని సూచించారు. మున్సిపాలిటీ వార్డుల్లో కూడా ఇలాంటి సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డి ఆర్ ఓ గణేష్,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆటో ఎల్పీజీ కష్టాలు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌లో ఆటో ఎల్పీజీ గ్యాస్ కొరత తీవ్రరూపం దాల్చింది. వేలాది మంది ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి ఆయన మంగళవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రానికి అదనపు ఎల్పీజీ సరఫరాను తక్షణమే పెంచాలని ఆయన కోరారు. తెలంగాణలో ఆటో గ్యాస్ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను మంత్రి తన లేఖలో వివరించారు. రాష్ట్రంలో సుమారు ఒక లక్ష ఎల్పీజీ ఆటో రిక్షాలు నడుస్తుండగా, గ్యాస్ సరఫరాలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఐవోసీఎల్, బిపిసిఎల్ వాటా కేవలం 20 శాతం మాత్రమే ఉంది. మిగిలిన 80 శాతం మార్కెట్ సూపర్ గ్యాస్, గో గ్యాస్ వంటి ప్రైవేట్ ఆపరేటర్ల చేతుల్లో ఉంది. ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ పరిస్థితులు, మధ్యప్రాచ్య సంక్షోభం కారణంగా ప్రైవేట్ అవుట్‌లెట్‌లలో గ్యాస్ నిల్వలు అడుగంటిపోయాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత సరఫరా పరిమితుల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీ కొరత ఏర్పడిందని మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రైవేట్ బంకుల్లో గ్యాస్ దొరకక ఆటోలు రోడ్లపై నిలిచిపోతున్నాయని, ఇది ప్రజా రవాణాపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, అత్యవసర ప్రాతిపదికన అదనపు కోటాను కేటాయించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అన్ని మతాలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయి

**నేషనల్ బ్యూరో:** పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో టిబెట్ బౌద్ధమత ఆధ్యాత్మిక గురువు, నోబెల్ గ్రహీత దలైలామా కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని మతాలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయని తెలిపారు. హింసను ఖండిస్తాయని పేర్కొన్నారు. ఏ ఆధ్యాత్మిక సంప్రదాయంలోనూ హింసకు స్థానం లేదని వెల్లడించారు. అలాగే, మతాల మధ్య కరుణ, సహనం, సామరస్యం వంటి ఉమ్మడి విలువలను ప్రముఖంగా ప్రస్తావించారు. పశ్చిమాసియాలో శాంతి కోసం ఇటీవలే పోప్ లియో 14 చేసిన విజ్ఞప్తిని దలైలామా పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు."పామ్ సండే ప్రార్థనల సందర్భంగా పోప్14 శాంతి కోసం శక్తివంతమైన విజ్ఞప్తిని నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. శాంతి కోసం ఆయుధాలను విడిచిపెట్టాలని, హింసను త్యజించాలని ఆయన చేసిన పిలుపు నన్ను ఎంతగానో కదిలించింది. ఎందుకంటే అన్ని ప్రధాన మతాలు ఇదే సారాంశాన్ని భోదిస్తాయి. క్రైస్తవ మతం, బౌద్ధ మతం, ఇస్లాం, హిందూ మతం, యూదు మతం లేదా ప్రపంచంలోని ఏ గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని చూసినా వాటి సందేశం ప్రాథమికంగా ఒక్కటే. ప్రేమ, కరుణ, సహనం ఆత్మ నిగ్రహం. ఈ మతాల బోధనలలో దేనిలోనూ హింసకు స్థానం లేదు. హింస మరింత హింసను మాత్రమే సృష్టిస్తుంది. అది శాంతికి ఎప్పటికీ శాశ్వత పునాది కాదని చరిత్ర మనకు పదేపదే తెలియజేసింది. " అని దలైలామా అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఐక్యతకు టిబెట్ బౌద్ధమత ఆధ్యాత్మిక గురువు దలైలామా పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు శాంతి కోసం కృషి చేయాలని కోరారు. పశ్చిమాసియా సహా ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న హింస, సంఘర్షణలు త్వరగా ముగియాలని ఆకాంక్షించారు. "పశ్చిమాసియా, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న సంఘర్షణలకు శాశ్వత పరిష్కారం చర్చలు, దౌత్యం, పరస్పర గౌరవంపై ఆధారపడి ఉంటుంది. మన మందరం తోబుట్టువులమనే అవగాహనతో ఈ సంఘర్షణలను పరిష్కరించుకోవాలి." అని దలైలామా అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో 1.40 లక్షల రేషన్ కార్డులు రద్దు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దేశ వ్యాప్తంగా అక్రమంగా ఉన్న రేషన్ కార్డులను తొలగించినట్లు పార్లమెంటులో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభానియా ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న 5.51 లక్షల రేషన్‌దుకాణాలలో లబ్ధిదారుల ఆధార్ బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఆహార ధాన్యాల పంపిణీని సులభతరం చేసేందుకు ఆపాస్‌పరికరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. దీంతో రేషన్‌సరకుల పంపిణీ అక్రమాలకు చోటు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం, ప్రజా పంపిణీ వ్యవస్థ డేటాబేస్‌ను ఇతర సంక్షేమ పథకాలతో లింక్‌చేయడానికి ఎటువంటి ప్రతిపాదన లేదని చెప్పారు. దేశ వ్యాప్తంగా నిబంధనలకు విరుద్దంగా ఉన్న 41.41 లక్షల కార్డులను తొలగించినట్లు స్పష్టం చేశారు. ఇందులో ఆదాయపు పన్ను శాఖ , రహదారి రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ , కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జీఎస్టీ డేటా ఆధారంగా అక్రమ కార్డులకు కత్తెర పెట్టినట్లు వెల్లడించారు. అతి తక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో 102 కార్డులు కాగా, అత్యదికంగా రాజస్థాన్‌లో 6 లక్షలకు పైగా కార్డులు తొలగించారు.

రాష్ట్రంలో గత బీఆర్ఎస్‌ప్రభుత్వంలో ఉన్న కార్డుల కంటే రేవంత్‌ప్రభుత్వంలో 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 17,348 రేషన్ దుకాణాలు ఉండగా వాటి ద్వారా నెలకు 1.05 కోట్ల కార్డులకు రేషన్‌పంపిణీ జరుగుతుంది. అందులో ఫుడ్‌సెక్యూరిటీ కార్డులు 99,36,073 ఉండగా, అంత్యోదయ అన్న యోజన కార్డులు5,66,660, అన్నపూర్ణ కార్డులు 5146 ఉన్నాయి. రాష్ట్రంలో 33 జిల్లాలో అత్యదిక కార్డులు గ్రేటర్‌మూడు జిల్లాల్లో ఉన్నట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. హైదరాబాద్‌లో 936 రేషన్‌దుకాణాలుంటే కార్డులు 8.39 లక్షలు, రంగారెడ్డి జిల్లాలో 588 షాపులు ఉండగా 6.53 లక్షలు, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో 655 రేషన్‌దుకాణాలు ఉంటే 6.41 లక్షల కార్డులు ఉన్నాయి. తక్కువ కార్డులు ములుగు జిల్లాలో 1.02 లక్షలు, నారాయణపేట జిల్లాలో 1.69 లక్షలు ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది.

## పసుపు రైతులకు ప్రభుత్వ అండ

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన పసుపు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తేమకు గురైన పసుపును కూడా ఎటువంటి కోతలు లేకుండా పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు భారీగా పసుపు రాక కొనసాగుతోంది. ఈనెల 30వ తేదీ వరకు సుమారు 4500 పసుపు కుప్పలు మార్కెట్ యార్డుకు చేరుకున్నాయి. వీటిలో ఎక్కువ భాగాన్ని పైకప్పు ఉన్న షెడ్లలో భద్రపరచగా, సుమారు 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేయబడ్డాయి. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న పసుపును రక్షించేందుకు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 1500 టార్పాలిన్‌ల పంపిణీకి బిడ్డింగ్ ప్రక్రియ పూర్తయింది. అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

### తడిసిన పసుపు కోతలు లేకుండా కొనుగోలు

ఇటీవల సంభవించిన బలమైన గాలులు, వర్షాల ప్రభావంతో సుమారు 35 నుంచి 40 మంది రైతులకు చెందిన 70 నుంచి 80 పసుపు కుప్పలు తేమకు గురయ్యాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తడిసిన పసుపును కూడా ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మేలురకం పసుపుకు ప్రభుత్వం ఖరారు చేసిన ధరల ప్రకారం రైతులకు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తేమ శాతం, కోతల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే మార్కెట్ యార్డు అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మార్కెట్ యార్డు సెక్రటరీలు, డైరెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశించారు.

### నానో యూరియా వినియోగం

రాష్ట్ర వ్యాప్తంగా రైతులను నూతన సాంకేతికతలు, ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించేందుకు నిర్వహించిన 'రైతు నేస్తం' 88 వ ఎపిసోడ్ విజయవంతంగా జరిగింది. రాష్ట్రంలోని సుమారు 1600 రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు రైతులు తమ సాగు అనుభవాలను పంచుకోగా యాదాద్రి జిల్లాకు చెందిన సందీప్ ప్రకృతి వ్యవసాయం, స్వీయ మార్కెటింగ్ పద్ధతులపై వివరించారు. ఖమ్మం జిల్లాకు చెందిన మహేంద్ర రెడ్డి వరి సాగులో నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ సైనికుడు నవీన్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై తన అనుభవాలను పంచుకుని ఇతర రైతులకు స్ఫూర్తినిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బాబురావు ప్రకృతి వ్యవసాయంలో తన అనుభవాలను వివరించారు. జగిత్యాల జిల్లా గూడూరు మరియు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రాంతాలకు చెందిన రైతులు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సమగ్ర సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న యువ రైతు సందీప్‌ను, నానో యూరియా వినియోగంలో ముందున్న మహేంద్ర రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. యూరియా అధిక వినియోగంతో కలిగే నష్టాలను వివరించడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ద్వారా సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన యూరియా మోతాదును రైతులు సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గిస్తూ, నానో యూరియా, నానో డీ.ఏ.పీ వినియోగం ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.

## గ్రామ సభలపై అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గ్రామ సభలను పల్లెల్లో పండగలా నిర్వహించి విజయవంతం చేయాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారులతో మంత్రి సీతక్క మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ దివ్యదేవరాజన్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా గురువారం గ్రామ సభలు నిర్వహించనున్న నేపథ్యంలో వాటి నిర్వహణపై మంత్రి సీతక్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ సభలు ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే అత్యంత ముఖ్యమైన వేదికలని మంత్రి పేర్కొన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, గ్రామస్థాయి సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారాలు కనుగొనడం, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, లబ్ధిదారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టి గ్రామస్థులందరూ హాజరయ్యేలా చూడాలని చెప్పారు. సభల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వేదిక, త్రాగునీరు, మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. సభల అజెండాను స్పష్టంగా ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వ పథకాలపై సమగ్ర చర్చ జరిగేలా చూడాలని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళా శక్తి వంటి పథకాలపై గ్రామ సభల్లో విస్తృతంగా చర్చించాలన్నారు. ఈ బడ్జెట్ లో ప్రతిపాదించిన నూతన పథకాల కోసం అర్హులను గుర్తించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామ సభలో విధిగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేసి ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశించారు. గ్రామ సభల అనంతరం సమావేశ వివరాలను నమోదు చేసి, సమస్యలు, తీర్మానాలు, తీసుకున్న నిర్ణయాలపై నివేదికలను సమర్పించాలని మంత్రి స్పష్టం చేశారు.

## ట్యాంక్ బండ్ శివకు సీఎం రేవంత్ రెడ్డి ఆపన్నహస్తం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్) నీళ్లలో దూకి ఆత్మహత్యకు పాల్పడే ఎంతో మందిని అడ్డుకుని, వారి ప్రాణాలను కాపాడిన 'ట్యాంక్ బండ్ శివ'కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలిచింది. శివ గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయంతో పాటు, కుమారుడికి ఉద్యోగాన్ని అందజేశారు.ఎందరో ప్రాణాలను కాపాడిన ట్యాంక్ బండ్ శివ..సరైన ఉపాధి లేక, కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చేరింది. దీనిపై వెంటనే స్పందించిన సీఎం.. శివ కుటుంబానికి అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితమే అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, మంగళవారం శివ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అందజేశారు. అలాగే శివ కుమారుడు వేణుమాధవ్‌కు హోం గార్డు ఉద్యోగాన్ని కల్పిస్తూ, అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని కూడా ముఖ్యమంత్రి తన చేతుల మీదుగా అందజేశారు. శివ కుటుంబానికి శాశ్వత గూడు కల్పించేలా డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తన కుటుంబానికి శాశ్వత ఉపాధి కల్పించేందుకు గాను.. ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని శివ ముఖ్యమంత్రిని కోరారు. శివ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన సీఎం.. ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆపదలో ఉన్న ఎందరినో కాపాడిన తమను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవడం పట్ల శివ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. నేరుగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాయం అందుకోవడం పట్ల ట్యాంక్ బండ్ శివ, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



రబీ సీజన్‌లో 215 మంది రైతులకు రూ.2 కోట్ల 57 లక్షల 67 వేల

# పంట రుణాలు

**రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ రాయితీ**

31–03–2025 నాటికి రూ.11 కోట్ల 23 లక్షల పంట రుణాలు




- పంట రుణాలపై సొసైటీకి అసలు రూపంలో రావాల్సిన బాకీలు రూ.4 కోట్ల 33 లక్షల 91 వేలు
- తాండూరు ఎస్బీఐ (ఏసీబీ) నుండి పెద్దేముల్ సొసైటీకి రూ.9 కోట్ల అప్పు
- రబీ సీజన్ రైతుల కోసం 5 లారీలు 2,750 బస్తాల యూరియా పంపిణీ
- ఖరీఫ్ సీజన్ లో 9 వేల బస్తాల యూరియా పెద్దేముల్ సొసైటీకి కావాల్సి ఉంది
- రైతులు మొండిబకాయిలను సకాలంలో చెల్లించుకోవాలి
- యూరియాను బుకింగ్ లేకుండా ఇవ్వాలని,ప్రభుత్వ భూములకు పంట రుణాలు ఇవ్వాలని కోరిన పలువురు రైతులు
- 2026-2027 సంవత్సరానికి పెద్దేముల్ సొసైటీ అంచనా బడ్జెట్ రూ.1 కోటి 6 లక్షల 92 వేల రూపాయలు
- 50వ సర్వసభ్య సమావేశంలో పెద్దేముల్ సొసైటీ పర్సన్ ఇంచార్జి ఎన్.సురేష్

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘ పరిధిలో తేది: 31-12-2018 నాటికి తీసుకున్న క్రాప్ లోన్ వడ్డీలో 25% శాతం,ఎల్టీ లోన్ వడ్డీలో 50% శాతం వడ్డీ రాయితీని కల్పించామని పెద్దేముల్ సొసైటీ పర్సన్ ఇంచార్జి ఎన్.సురేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని పెద్దేముల్ సొసైటీ కార్యాలయ ఆవరణలో సంఘ సభ్యుల సమక్షంలో 50వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై రైతులతో సంఘ సభ్యులతో చర్చించారు.ఈ సందర్భంగా పెద్దేముల్ సొసైటీ పర్సన్ ఇంచార్జి ఎన్. సురేష్ మాట్లాడుతూ..పెద్దేముల్ సొసైటీ పరిధిలో రబీ సీజన్ లో సంఘ సభ్యులకు, రైతులకు రూ.2 కోట్ల 57 లక్షల 67 వేల రూపాయల రుణాలను అందించి రూ.3 కోట్ల రూపాయల వరకు రికవరీ కూడా చేయడం జరిగిందన్నారు. తేది : 31-03-2025 నాటికి రైతులకు రూ.11 కోట్ల 23 లక్షల పంట రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీర్ఘకలిక రుణాల రూపంలో రూ.7 లక్షల 19 వేలు, చిరు వ్యాపారులకు రూ.2 లక్షల 45 వేల రూపాయల రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. సంఘ సభ్యులకు, రైతులకు ఇచ్చిన పంట రుణాల అసలుపై సొసైటీకి రూ.4 కోట్ల 83 లక్షల 91 వేల రూపాయలు రావాల్సి ఉన్నదని అన్నారు. అదే విధంగా తాండూరు ఎస్బీఐ (ఏసీబీ) బ్యాంకు నుండి సొసైటీకి రూ.9 కోట్ల రూపాయలు అప్పులు తీసుకోవడం జరిగిందన్నారు.సొసైటీ నుండి సంఘ సభ్యులకు ఇచ్చిన రుణాలు రూ.15 కోట్ల 67 లక్షల 12 వేల రూపాయలు సొసైటీ టర్నోవర్గా గా ఉందని అన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు,సంఘ సభ్యులకు రబీ సీజన్ లో భాగంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఇప్పటి వరకు సుమారు 5 లారీలు అనగా 2,750 యూరియా బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్ లో సొసైటీ పరిధిలోని రైతులకు రూ.9 వేల బస్తాల యూరియా అవసరం ఉందని అన్నారు. తాండూరు ఎస్బీఐ (ఏసీబీ) మేనేజర్ శ్రీనివాస సంగారెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యులు మొండి బకాయిలను సకాలంలో రెన్యూవల్ చేసుకొంటే తీసుకొన్న రుణాలకు వడ్డీ తక్కువ పడుతుందని తెలిపారు. అంతకుముందు సమావేశంలో 2025-26 సంవత్సరపు అనగా తేదీ: 14-2025 నుండి 30-09-2025 వరకు గల జమ ఖర్చుల పట్టిక, ఆస్తి అప్పుల పట్టిక, సంఘ సిబ్బందికి ఎక్స్‌గ్రేషియా చెల్లించుట. 2025-2026 సంవత్సరపు లెక్కల అడిట్ తదితర అంశాలపై చర్చించారు. తదుపరి పెద్దేముల్ సొసైటీ 2026-2027 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ను నిర్ణయించారు.అందులో భాగంగా అప్పుల వడ్డీ రూ.85 లక్షలు, ప్రవేశ రుసుము రూ.2 వేలు, జీపు రూ.5 లక్షల 28 వేలు, ఇతరములు రూ.6 లక్షల 32 వేలు,డిపాజిట్ల లాభములు రూ.10 లక్షల 30 వేల రూపాయలు మొత్తం 1 కోటి 6 లక్షల 92 వేల రూపాయల అంచనా బడ్జెట్ ను నిర్ణయించారు. సమావేశంలో పలువురు రైతులు పలు సమస్యలను వివరిస్తూ యూరియాను బుకింగ్ యాప్ ద్వారా కాకుండా నేరుగా బుకింగ్ ప్రక్రియ లేకుండా ఇవ్వాలని,అదే విధంగా ప్రభుత్వ భూములకు పంట రుణాలను ఇవ్వాలని రైతులు సమావేశంలో కోరారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్బీఐ (ఏసీబీ) మేనేజర్ శ్రీనివాస సంగారెడ్డి, పెద్దేముల్ ఏఓ పవన్ ప్రీతం,పెద్దేముల్ సొసైటీ సీఈఓ జి.మురళీధర్ గౌడ్,సొసైటీ సిబ్బంది పెంటయ్య,ఎండి.ఫయాజ్,సి.ప్రవీణ్ కుమార్,పి.నర్సింహులు,కె.మాణెప్ప, సంఘ సభ్యులు,ఆయా గ్రామాల రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## నారాయణఖేడ్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

- అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నారాయణఖేడ్ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్.పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో 2026 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ అంచనాలను, అలాగే 2025 2026 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా బడ్జెట్ రూపొందించామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం,మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు, కౌన్సిలర్లకు సూచించారు.వార్డుల వారీగా అవసరాలను గుర్తించి నిధులను పారదర్శకంగా వినియోగించాలని అన్నారు. నారాయణఖేడ్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి,మహేష్ చౌహన్, సురేఖ విట్టల్,సుబుర్,మైతాబ్, వివేకనంద,లక్ష్మణ్,విజయ్ బుజ్జి, అభిషేక్ శేట్కర్,ముజీబ్,రామకృష్ణ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- కోహిర్ మున్సిపల్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి
- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోహిర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్ళుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాటలు చెప్పింది తప్ప చేసింది శూన్యం అని ఆయన విమర్శించారు. మొదటి విడతలో స్థలం ఉన్న వారికి ఇళ్లను కేటాయించారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ.5లక్షల రూపాయలు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శంషార్ అల్లి,షాకీర్ అలీ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మోమిన్‌పేట్‌లో ఎస్ఐఆర్ శిక్షణ శిబిరం

**ఎన్నికల సన్నద్ధతకు అధికారులకు మార్గదర్శకం**

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మోమిన్‌పేట్ మండలంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (సిస్టమాటిక్ ఇంటెన్సివ్ రివిజన్) శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ శిబిరంలో నాయబ్ తహసీల్దార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు),బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), సూపర్వైజర్లు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్లు నరసింహ రాజ్,నటరాజ్ ఎన్నికల ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, బాధ్యతలు,క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై సవివరంగా అవగాహన కల్పించారు.ముఖ్యంగా ఓటరు వివరాల సరిదిద్దడం,కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు వంటి అంశాల్లో ఖచ్చితత్వం పాటించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమం సజావుగా సాగి విజయవంతంగా ముగిసింది.



## పంచాయతీరాజ్ డీఈకి వీడ్కోలు సమావేశం

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని పంచాయతీరాజ్ శాఖలో డీఈగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ పదవి విరమణ పొందారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పదవీవిరమణ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.పలు శాఖ అధికారులు ఆయనకు గజమాల, శాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. వివిధ శాఖల అధికారులు, తాసిల్దార్ ఎమ్మార్వో మల్లయ్య , అల్లాదుర్గ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి,ఏఈ రమేష్,విజయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, గజ్వాల కిషన్,పిరియా నాయక్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, శేఖర్, ఉపాధ్యక్షుడు సాయిబాబా,చిల్వర్ గ్రామం సర్పంచ్ శశిధర్ రెడ్డి,శ్రీశైలం, సర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ప్రభు,సురేష్ సెట్ ,శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మోమిన్‌పేట్‌లో వార్డు సభ్యులకు శిక్షణ పూర్తి : సర్టిఫికెట్ల ప్రదానం

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మోమిన్‌పేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.ఈ శిక్షణలో పాలన, గ్రామాభివృద్ధి,బాధ్యతల నిర్వహణపై వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులకు అధికారులు సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమం సజావుగా సాగి విజయవంతమైంది.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావ్‌పేట్ గ్రామానికి చెందిన భుజం పారవ్వకు రూ.45,000,ఉప్పరి లక్ష్మయ్యకు రూ.33,000, కంగ్టి మండలం తుర్కవడగామ గ్రామానికి చెందిన పీరవ్వకు రూ.9,500, నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన విజయకుమార్‌కు రూ.35,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాలకు వైద్య ఖర్చుల విషయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి,సర్పంచులు వెంకటేశం,భూపాల్, శరణప్ప,మాజీ సర్పంచులు నవాబ్ పటేల్,రాజు నాయక్,రవీందర్ నాయక్, రాజప్ప,ఉప సర్పంచ్ రామచందర్ పటేల్,నాయకులు పవన్ పాటిల్, సుధాకర్,సత్యం,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన సర్పంచ్ సాకలి శివలీల లక్ష్మణ్

- చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ కృషితో
- 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం



**నవాబ్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ రూ.10 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్ల పనులు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ సాకలి శివలీల లక్ష్మణ్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ..చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ కృషితో గ్రామంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి 10 లక్షల నిధులు కేటాయించడం సంతోషకరమని బీమ్ భరత్ కృషితో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో వివిధ పనులు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ కూడా తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్,వార్డు మెంబర్లు,మరియా సంజీవ్, కుమార్,గ్రామస్తులు,రాములు,అశోక్, మహేందర్,మల్లయ్య,సత్యనారాయణ, అనంతయ్య,నర్సింలు,శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజ ప్రతిష్టలో మండ్రా

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం చెరుకుచెర్ల గ్రామంలో శ్రీ జోగులాంబ సమేత బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా స్వామి వార్లను దర్శించుకుని నూతనంగా ఏర్పాటు చేయబోయే ధ్వజస్తంబమునకు ధాన్యమును సమర్పించి పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రఘురామయ్య, సర్వోతం రెడ్డి,సుధాకర్ రెడ్డి,వంగల శివరామిరెడ్డి,శేషిరెడ్డి, స్వామిరెడ్డి,ఇద్రుస్,అయ్యన్న,చాకర్ వలి,చంద్రేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అభయ హనుమాన్ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపక వేడుకలు

- మొదటి రోజు శాస్త్రోక్తంగా ప్రారంభమైన పూజలు హోమాలు
- ప్రతిష్టించే విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పోతంగల్ మండల కేంద్రంలోని పాత పోతంగల్ నందు శ్రీ అభయ హనుమాన్ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపక వేడుకలు,నూతన ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు మూడు రోజులపాటు వైభవంగా కొనసాగనున్నాయి.అనతి కాలంలోనే అందరి సహకారంతో దిగ్విజయంగా నూతన ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేసుకొని మంగళవారం నాడు హిందూ సాంప్రదాయ పద్ధతి లో అత్యంత పవిత్రమైన ఘట్టమైన మొదటి రోజు హోమా లు,యజ్ఞాయాగాలు శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా కొనసాగించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన నూతన ఆలయ నిర్మాణ పనులు అలాగే నూతన విగ్రహ ప్రతిష్టాప వేడుకలు నేటి, భావితరాల వారు గొప్పగా చెప్పుకునేలా చేపడుతున్నారని చెప్పుకోవడంలో సంశయం చెందాల్సిన పనేలేదు.మొదటి రోజు ఈ వేడుకలలో భాగం గా గణపతి పూజను మొట్ట మొదటిగా నిర్వహించి ఆలయా న్ని,ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు.విగ్రహ ప్రతిష్ట ఉత్స వాలు విజయవంతంగా జరగాలని అంకురార్పణ చేస్తూ రక్షాబంధనం,వేద పారాయణం,హోమాలు,యజ్ఞయాగాదు లు,ప్రతిష్టించే విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు వంటి దిగ్విజయ కార్యక్రమాలతో పాటుగా వాయిద్యాలు,భజన లు,కీర్తనలు వంటివి మొదటి రోజు భక్తుల మధ్య కన్నుల పండగగా కొనసాగాయి.ఈ భవ్య కార్యంలో మొదటి రోజు అశేషమైన భక్తజనులు పాల్గొన్నారు.

# సెన్సెస్-2027 విధుల్లో సీనియార్టీకి ప్రాధాన్యం ఇవ్వాలి

- తపస్ సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత
- విల్లింగ్ లేని ఉపాధ్యాయులకు బలవంతంగా విధులు కేటాయించరాదు
- సీనియర్ ఉపాధ్యాయులే సెన్సెస్-2027 విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తారు
- ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ అనిల్



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న సెన్సెస్2027 జనాభా గణన కార్యక్రమంలో ఉపాధ్యాయుల విధుల కేటాయింపులో సీనియార్టీకి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ అనిల్ కోరారు.ఈ మేరకు మంగళవారం పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్,కు తపస్ సంఘ సభ్యులతో కలిసి లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ అనిల్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న సెన్సెస్2027 జనాభా గణన కార్యక్రమంలో మండల పరిధిలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను సెన్సెస్ విధులకు నియమించాలని కోరారు.అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఈ విధులను సమర్ధవంతంగా నిర్వహించగలరని పేర్కొన్నారు.అదే విధంగా వ్యక్తిగత కారణాల వల్ల లేదా ఇతర బాధ్యతల వల్ల ఈ విధులు నిర్వహించేందుకు ఇష్టపడని (విల్లింగ్ లేని) ఉపాధ్యాయులకు బలవంతంగా విధులు కేటాయించరాదని స్పష్టం చేశారు.ఈ విషయంలో ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్,నరహరి రెడ్డి,మండల నాయకులు మహేష్,విజయలక్ష్మి, అలవేలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల భద్రతకు ప్రతిష్ట బందోబస్తు: డిఎస్పి

- జాతరలో పోలీసుల ప్రత్యేక నిఘా: రూరల్ సీఐ



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యంత వైభవంగా జరిగే రెండవ జాతర శ్రీశ్రీశ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి జాతర ఈ జాతరలో భక్తుల భద్రత కోసం ప్రతిష్ట బందోబస్తు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆత్మకూరు డిఎస్పి ఆర్ఆర్ నాయక్ తర్తురు గ్రామసభలో పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఆత్మకూరు డిఎస్పి ఆర్ఆర్ నాయక ఆధ్వర్యంలో తత్తూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఈ సందర్భంగా బిజెపి ఆర్ఆర్ నాయక్ రూరల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అతి పురాతన కాలం నుండి జరిగే ఈ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక మీద పెట్టడం జరుగుతుంది. ముఖ్యంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ మెంబర్లు దేవస్థానం కమిటీ మెంబర్లు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఆఫీస్ నందు పోలీస్ డిపార్ట్మెంట్ కు జాతర సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా ఎస్ఐ మల్లికార్జున రూలర్ సీఐ సుబ్రహ్మణ్య గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి,టిడిపి నాయకుడు రమణారెడ్డి, చైర్మన్ నారాయణరెడ్డి,ఈవో సాయి కుమార్,పోలీస్ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ రాముడు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలువురికి పరామర్శ

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు జుబేర్ అలాగే ఉమ్మడి కోటగిరి మండల సామాజిక సేవాకర్త, పోతంగల్ మండల బీఆర్ఎస్ నాయకులు డాక్టర్.ఎం.ఏ హకీమ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పోతంగల్ మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఖలీల్ అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న తరుణంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఆయనకు పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు.అదేవిధంగా మండలంలోని సోంపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కే.పోచిరాం తల్లి రాధాబాయి సోమవారం నాడు మృతి చెందిన విషయం తెలుసుకుని బీఆర్ఎస్ నాయకులు పోచారంకు పరామర్శించి ఆయన తల్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో బాన్సువాడ బీఆర్ఎస్ నాయకులు రమేష్ యాదవ్,మండల బీఆర్ఎస్ నాయకులు ఆరిఫ్,ఎజాస్, ఇబ్రహీం,సద్దాం ,శ్రీనివాస్,హైమద్ పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి

- సిఐటియు జిల్లా నాయకులు గోపాలకృష్ణ

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఎండల తీవత వలన మే నెల అంతా అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు టి,గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ పర్స్ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరమ్మ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.మదర్,బి.అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు డి.ఖుషిద్,బి.శివలక్ష్మి,లక్ష్మి కుమారి, పద్మావతి ,మాట్లాడుతూ..విద్యాశాఖలో పాఠశాల వేసవి సెలవులు అమలు చేస్తుండగా అదే పాఠశాలల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్మికులకు వేసవి సెలవులు లేకపోవడం సరికాదన్నారు. మే నెలలో ఎండల తీవత చాలా ఎక్కువగా ఉంటుంది ప్రీ స్కూల్ పిల్లలను సెంటర్ కు పంపించడానికి తల్లిదండ్రులు ఇష్ట పడటం లేదని ప్రీ స్కూల్ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన చెందుతున్నానన్నారు. గర్భిణీ, బాలింతలు కూడా సెంటర్కు రాలేక పోతున్నారు.ఆ సమయంలో అంగన్వాడి వర్కర్లు ,వెల్పర్లు ,మినీ వర్కర్లు మధ్యాహ్న సమయంలో ఇంటికి వెళ్లడానికి వడదెబ్బకు గురై అనారోగ్యం గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తులు చేశారు.అంగన్వాడి కేంద్రాలకు సెలవులు లేకపోవడం సరి కాదన్నారు, వడదెబ్బతో చిన్నారులు అవస్థలకు గురయ్యే ప్రమాదం ఉందని అంగనవాడి కేంద్రాలకు కూడా సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శైలజ, సుబ్బమ్మ, లక్ష్మీ, ప్రభావతి, సాజిదాబి, లక్ష్మీ ప్రసన్న,తదితర అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.




## వికారాబాద్ జిల్లా బీఎస్పీ అధ్యక్షులుగా దండు వెంకట్

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్
- రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నూతన అధ్యక్షుడు

**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా దండు వెంకట్ నియామకం జరిగింది. ఈ నియామకాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రక్రియలో జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు దండు వెంకట్ మాట్లాడుతూ..తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, బహుజన వర్గాల హక్కుల సాధనలో ముందుండి పోరాటం చేస్తానని వెంకట్ పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి,కార్యకర్తలతో కలసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.ఈ నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ..దండు వెంకట్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉజ్జయిని ప్రత్యేక పూజలో నంద్యాల ఎంపీ దంపతులు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ..12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాలేశ్వరునికి, మహంకాళి అమ్మవారు అన్నారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్లకు కుంభమేళా (సింహస్థ) జరుగుతుందని. ఉజ్జయిని చారిత్రాత్మక కేంద్రం,మోక్షదాయిని నగరమని పిలువబడుతుందని అన్నారు.



నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరిస్తున్న దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సాయి.

- నల్లగొండ, స్నేహిత ఎక్స్‌ప్రెస్




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గల్లంతు..?

- అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ ఫైర్
- లబ్ధిదారులకు అందాల్సిన నిధులు ఎక్కడ..? ప్రజల్లో ఆగ్రహం



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కోల్కొంద గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సంబంధిత కార్యాలయాల్లో కనిపించకపోవడం కలకలం రేపుతోంది.ఈ చెక్కు కోసం బాధితుడు మోమిన్‌పేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలను పలుమార్లు సంప్రదించినప్పటికీ,ఎటువంటి స్పష్టమైన సమాచారం లేదా స్పందన లభించకపోవడంతో చివరికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ ఘటనపై కోల్కొంద గ్రామ సర్పంచ్ మరియు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చేరకపోవడం, అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు."ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరకుండా కార్యాలయాల్లోనే నిలిచిపోవడం ఎంతవరకు సమంజసం? బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడటం ఎందుకు?" అని ఆమె ప్రశ్నించారు.ఈ విషయమై బాధితుడితో కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా డిపిఓ కార్యాలయం,ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, చెక్కును వెంటనే లబ్ధిదారుడికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే, మార్చి 29న ఆదివారం రోజు సంబంధిత అధికారులు లేకుండానే, అధికార పార్టీ నాయకులు మండల పరిషత్ ఆవరణలో సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం మరింత అనుమానాలకు తావిస్తోంది.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా ఉండాలంటే, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన వృక్షశాస్త్ర అధ్యాపక బృందం

- ప్రొఫెసర్ తిరు కోవెల శ్రీనివాస్ ను సన్మానించిన వృక్ష శాస్త్ర అధ్యాపక సంఘం




రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్: శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయం ప్రతిపతి కరీంనగర్ లోని వృక్షశాస్త్ర విభాగం నందు ఏర్పాటు చేసిన పరిశోధన కేంద్రాన్ని,వృక్ష శాస్త్ర విభాగాన్ని వివిధ కళాశాలల అధ్యాపకులు సందర్శించారు. ప్రత్యేకించి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు వారి బృందం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట వృక్ష శాస్త్ర విభాగ బృందం అధ్యాపకులు సందర్శించి,వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ తిరుక్కోవల శ్రీనివాస్ తో చర్చించి ప్రయోగశాలను సందర్శించి పరిశోధనల గురించి అవగాహన మరియు పరిశోధన పత్రాల సమర్పణ, పరిశోధన పత్రాలు వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ఏ విధంగా ప్రచురించాలి.పరిశోధన పత్రాల్లో ఉండాల్సిన అత్యంత ముఖ్యమైన అంశాల గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపక బృందం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయంప్రతిపతి కరీంనగర్ తో జీవ శాస్త్ర విభాగాధిపతి, డాక్టర్ నల్ల మనోజ్ కుమార్,రేఖా రాణి, ప్రియాంక,మౌనిక,రమ్య,అత్యా సుల్తానా, అనిత, రవళి కృష్ణ,లక్షెటిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంధ్యారాణి తదితర అధ్యాపకులు,ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ రౌతు రాధాకృష్ణ,డాక్టర్.పడాల తిరుపతి,డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్,డా.కందుకూరి కళాజ్యోతి ,డాక్టర్.బుంగ తిరుపతి,డాక్టర్.ఆసంపల్లి స్వరూప రాణి,డాక్టర్.మహమ్మద్ తాజుద్దీన్ పాల్గొన్నారు. తదనంతరం వివిధ కళాశాల నుంచి వచ్చేసిన వృక్ష శాస్త్ర అధ్యాపక బృందం ఆచార్య తిరు కోవెల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.



## సిసి రోడ్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త

**నందికొట్కూర్,స్మిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు నియోజకవర్గం నందికొట్కూరు మండలం కోనేటమ్మ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, మరియు నూతనంగా గ్రామ సచివాలయం 43 లక్షల 60 వేలు రూపాయలు,హెల్త్ సెంటర్ 23 లక్షల 94 వేలు రూపాయలు, రైతు సేవా కేంద్రం 23 లక్షల 94 వేల రూపాయలుతో నిర్మించిన భవనాలను మరియు వడ్డేమాన్ లోని ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిఅనంతరం వడ్డమాను గ్రామంలో రెండు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ మరియు 30 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,కొనేటమ్మ గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి, వడ్డమాను సర్పంచ్ రామ చంద్రుడు,సత్యంరెడ్డి, నాగేశ్వర రెడ్డి,వెంకటేశ్వర్లు,వెంకట్ రెడ్డి, ప్రకాశం,దిలీప్ కుమార్ నాయుడు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com